



విజయభాను

45వ వార్షికోత్సవం
విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 08-05-2022 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 197 పేజీలు : 08 వెల : 1 రూపాయి

# అవినీతి రహిత ఆంధ్రప్రదేశ్‌గా సీఎం జగన్ పాలన

- మానిఫెస్టోలో 98 శాతం హామీలు అమలు
- చంద్రబాబు పాలనలో రాష్ట్రం అధోగతి పాలైంది
- రానున్న రోజుల్లో విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ వశం ఖాయం



పోర్టు కళావాణి ఆడిటోరియంలో నగర ముఖ్య నాయకులతో సమావేశమైన విశాఖ సమైక్య జిల్లా కోఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి,

**ఉమ్మడి విశాఖపట్నం ప్రాంతీయ వైకాపా కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి**



పోర్టు కళావాణి ఆడిటోరియంలో జ్యోతి ప్రజ్వాలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం.

విశాఖపట్నం (విజయభాను న్యూస్): ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం శనివారం విశాఖపట్నంలోని పోర్టు కళావాణి స్టేడియంలో జరిగింది. సమావేశంలో టీటీడీ చైర్మన్, ఉమ్మడి విశాఖ జిల్లా కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌కు ఈ రోజు ముఖ్యమంత్రిగా తరువాయి 2లో..



ఉమ్మడి విశాఖపట్నం ప్రాంతీయ వైకాపా కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి శాఖ పర్యటనలో భాగంగా విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి వారు, స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి వారు ఆశీస్సులు అందుకుంటున్న వై వి సుబ్బారెడ్డి,

## పర్యాటక రంగానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను

# వెంటనే మంజూరు చేయాలి

**కేంద్ర టూరిజం శాఖా మంత్రి కిషన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖా మంత్రి ఆర్.కె.రోజా**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : శనివారం ఉదయం జిల్లా పర్యటనకు విచ్చేసిన కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డిని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖా మంత్రి ఆర్.కె.రోజా కలసి బోకే అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి రాష్ట్రంలో పర్యాటక రంగానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను వెంటనే మంజూరు చేయవలసిందిగా కేంద్ర మంత్రి ని కోరారు. రాష్ట్రంలో కాకినాడ, నెల్లూరు కోస్టల్ టూరిజం సర్క్యూట్ ప్రాజెక్ట్ నిధులు మంజూరు, కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీం కింద రాష్ట్రంలో పిల్గ్రిమ్స్, హెరిటేజ్ డెస్టినేషన్ కొత్త ప్రాజెక్టు మంజూరు మరియు కేంద్ర ఆర్కియాలజి మ్యూజియం గ్రాంట్స్ మంజూరు చేయాలని కోరారు. సంబంధిత ప్రాజెక్ట్ డీపీఆర్ లను కూడా కేంద్రమంత్రికి అందజేసారు. అనంతరం భీమిలి తొట్లకొండలో రాష్ట్ర ఆర్కియాలజీ శాఖ పరిరక్షిస్తున్న ప్రసిద్ధి

చెందిన ప్రాచీన బౌద్ధ మహా స్థూపాన్ని రాష్ట్ర పర్యాటక, క్రీడా సాంస్కృతిక యువజన సర్వీసుల శాఖ మంత్రి అర్. కే. రోజా సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురావస్తు శాఖ ఆధీనంలో ఈ ప్రాచీనభౌద్ధ నిర్మాణాలు పరిరక్షింప బడుతున్నాయన్నారు. రెండు వేల ఏళ్ల నాటి బౌద్ధ నాగరిక ప్రపంచంలోకి తీసుకువెళ్లే ఓ అద్భుతమైన ప్రదేశం విశాఖపట్నం నగర శివార్లలో ఉండటం, మన రాష్ట్ర పర్యాటక ప్రదేశాలలో ప్రాచీన బౌద్ధ క్షేత్రం తొట్లకొండ ముఖ్యమైనదిగా చెప్పోకోవచ్చున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బౌద్ధ మత తరువాయి 2లో..



## వైవీ సుబ్బారెడ్డికి విశాఖ విమానాశ్రయంలో ఘనస్వాగతం



వార్త 7లో




# స్టార్టప్‌లతో యువత ముందకు రావాలి

**రాష్ట్ర ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాధ్**



ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : విద్యార్థులు నవ్య ఆలోచనలతో స్టార్టప్‌లను ప్రారంభించాలని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న ఆరోరా 2022 కల్చరల్ ఫెస్ట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ యువత తమ పూర్తిసామర్ధ్యాలను, మేధస్సును ప్రస్ఫుటం చేస్తూ నూతన ఆవిష్కరణలు జరపాలన్నారు. స్టార్టప్‌లను రాష్ట్ర ప్రభుత్వం పెద్దెత్తున ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. విద్యార్థుల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై,ఎస్ జగన్ మోహన రెడ్డి తరువాయి 2లో..

# రాజకీయ వ్యవస్థను టీడీపీ భ్రష్టు పట్టిస్తుంది

- సంక్షేమ పథకాలపై కోర్టులకెళ్లి స్టేలు తెస్తున్నారు

-టీడీపీ కుట్రలను న్యాయబద్ధంగా ఎదుర్కొనే బాధ్యత న్యాయవాదులదే

- పార్టీ ప్లీనరీ లోపల జిల్లా మహాసభలు పెట్టాలని పిలుపు

- లీగల్ సెల్ రాష్ట్ర సమావేశంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ వి.విజయసాయిరెడ్డి దిశా నిర్దేశం



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి పథకాలను అడ్డుకుంటామని ఓపెన్‌గా చెప్పి మరీ, ప్రతిపక్ష తెలుగుదేశం కోర్టులకు వెళ్ళి ప్రతి దానిపై స్టేలు తీసుకొస్తుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత, వైఎస్సార్సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ వి.విజయసాయిరెడ్డి ధ్వజమెత్తారు. న్యాయ వ్యవస్థను, మీడియా వ్యవస్థను అడ్డం పెట్టుకుని రాజకీయ వ్యవస్థను టీడీపీ భ్రష్టు పట్టిస్తుందని అన్నారు. న్యాయమూర్తులను దూషించకుండా... న్యాయ వ్యవస్థను కించపరచకుండా... న్యాయబద్ధంగానే ఈ చర్యలను ఎదుర్కోవడం ద్వారా నిరుపేదలకు న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత న్యాయవాదులపైనే ఉందని ఆయన వైఎస్ఆర్సీపీ లీగల్ సెల్ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం వైఎస్ ఆర్సీపీ లీగల్ సెల్ రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.మనోహర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వి.విజయసాయిరెడ్డి మాట్లాడుతూ, హక్కుల కోసం బాధ్యతాయుతంగా పోరాడే వారే న్యాయవాదులని పేర్కొన్నారు. అలాంటి న్యాయవాదులకు నాయకులుగా ఉన్న మీరంతా శాసనవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థలలో కీలకపాత్ర పోషించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆ దిశగా దృష్టి సారించి లీగల్ సెల్‌ను మరింత బలోపేతం చేయాలని కోరారు. బార్ కౌన్సిల్‌తో సహా రాష్ట్రంలో ఉన్న 143 బార్ అసోసియేషన్లలో మన పార్టీకి చెందిన లీగల్ సెల్ నాయకులే పట్టు సాధించాలని సూచించారు. తద్వారా న్యాయ వ్యవస్థలో మరింత క్రియాశీలకం కావాలన్న ఆకాంక్షను ఆయన వ్యక్తం చేశారు.

ఎందుకంటే... "ప్రభుత్వం ఏ ప్రజోపయోగ కార్యక్రమం చేపట్టినా.. ప్రతిపక్షం అందుకు అడ్డుపడుతోంది. స్టేలు, కేసులతో వేధిస్తోంది. మీడియాలోని కొన్ని సంస్థలు కూడా ప్రతిపక్షం కొమ్ము కాస్తున్నాయి. రాష్ట్రం ఆర్థికంగా దివాళా తీసిందనీ... త్వరలోనే మరో శ్రీలంక కాబోతోందనీ... ఇటువంటి దుష్ప్రచారం ద్వారా ప్రభుత్వాన్ని అస్థిర పరిచే పన్నాగాలు పన్నుతోంది. ఇంకా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు విద్య ప్రవేశపెడితే... కోర్టుకు వెళ్ళారు. పేదలకు ఇళ్ళు ఇద్దామన్నా... కోర్టును ఆశ్రయించి అడ్డుకుంటున్నారు. ఇక నవరత్నాలపై నిత్యం కేసులు వేస్తూనే ఉన్నారు. నిరర్థక ఆస్తులు అమ్మి అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేద్దామన్నా చేయలేని పరిస్థితి. వాలంటీర్ల వ్యవస్థతో పరిపాలనను ప్రజల ముంగిటకు చేరుస్తుంటే అక్కడా అడ్డం పడుతున్నారు. ఆఖరికి టీటీడీ ట్రస్టు బోర్డు నియామకంపై కూడా వారు కోర్టు కెక్కి రచ్చ చేస్తున్నారు." ఇతర రాష్ట్రాల్లో లేని విధంగా మన రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న అన్ని కార్యక్రమాల్లోనూ కోర్టులు జోక్యం చేసుకునేలా ప్రతిపక్షం కుట్రలు పన్నుతుందని ఆరోపించారు. దీన్ని మనం సమిష్టిగా తిప్పికొట్టినప్పుడే అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వం లబ్ధి చేకూర్చగలుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

న్యాయవాదుల సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు వి.విజయసాయిరెడ్డి చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా లా నేస్తం పథకంతో పాటు న్యాయవాదుల సంక్షేమ నిధి కింద నిధులు విడుదల చేసిందని తెలిపారు. లీగల్ సెల్ నేతల కోరిక మేరకు ప్రతి జిల్లా కేంద్రంలో న్యాయవాదులకు ప్రత్యేకంగా హౌసింగ్ కాలనీల ఏర్పాటుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. న్యాయవాదుల కోసం ఇంకా ఏమైనా కావాలన్నా చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.

రెండేళ్ళలో జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో జిల్లాల వారీగా మహాసభలు జరపడం లీగల్‌సెల్ ముందున్న తక్షణ కర్తవ్యమని విజయసాయిరెడ్డిగారు తెలిపారు. జులై 8వ తేదీన జరుగనున్న పార్టీ ప్లీనరీలోపల అన్ని జిల్లాల్లో మహాసభలు నిర్వహించాలని ఆయన సూచించారు. అదే సమయంలో ప్రతిపక్షం విష ప్రచారాన్ని ఎదుర్కొనే క్రమంలో న్యాయపరమైన చిక్కులకు ఆస్కారం లేకుండా సోషల్‌మీడియాతో అనుసంధానమై ముందుకు సాగాలని వి.విజయసాయిరెడ్డి లీగల్ సెల్ నేతలకు పిలుపునిచ్చారు.



శాసనమండలి సభ్యులు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ... ఈ రాష్ట్రంలో అందరూ ఒక పక్క ఉంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక్కటే మరో పక్క ఉన్న వాతావరణాన్ని న్యాయవాదులు సవ్యంగా అర్థం చేసుకోవాలని సూచించారు. పార్టీ ఆదేశాలు, ఆలోచనలు, సిద్ధాంతాల్ని ఆకళింపు చేసుకుని క్షేత్ర స్థాయిలో మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. రానున్న ఎన్నికల నాటికి పార్టీలోనే అత్యంత బలమైన శక్తిగా... అందరికీ ఆదర్శప్రాయంగా ఎదిగి మరో 30 సంవత్సరాల పాటు జగన్ గారే ముఖ్యమంత్రిగా కొనసాగేలా కృషి చేయాలని కోరారు.

లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చేపడుతున్న ప్రతి పనికీ కోర్టులో పిల్స్ వేయడం ద్వారా ప్రతిపక్షం, విషపు రాతల ద్వారా ఎల్లో మీడియా సంస్థలు ఆటంకం కలిగిస్తున్నాయన్నారు. బాధ్యత గల నాయకులుగా తామంతా ప్రతిపక్ష తెలుగుదేశం కుట్రలను ఎండగడుతూ విస్తృతంగా ప్రచారం చేస్తామని చెప్పారు. వచ్చే ఎన్నికల నాటికి విపక్షం కుట్రలు భగ్నం చేసేందుకు సుశిక్షితులమైన సైనికులుగా పని చేస్తామని తెలిపారు. ఈ క్రమంలో జూన్ 30వ తేదీ లోగా లీగల్ సెల్ అన్ని జిల్లాల మహాసభలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ మేరకు మనోహర్‌రెడ్డి పెట్టిన జిల్లా మహాసభల తీర్మానాన్ని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. రాష్ట్ర ఫైబర్ గ్రిడ్ ఛైర్మన్ పూనూరి గౌతంరెడ్డి మాట్లాడుతూ, దేశంలో మరెక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో న్యాయవాద సంక్షేమం అమలవుతుందని అన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని పార్టీ లీగల్‌సెల్ ఇటు పార్టీకి, అటు ప్రభుత్వానికీ అండగా నిలవాలని కోరారు. ఈ సమావేశంలో నవరత్నాల కార్యక్రమం వైస్ ఛైర్మన్ అంకంరెడ్డి నారాయణమూర్తి, ఆప్కో ఛైర్మన్ చిల్లపల్లి మోహనరావు, లీగల్ సెల్ రాష్ట్ర నేతలు కొమ్మసాని శ్రీనివాసులరెడ్డి, పోలూరి వెంకటరెడ్డి, 26 జిల్లాల లీగల్ సెల్ అధ్యక్షులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

పర్యాటక రంగానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను

## వెంటనే మంజూరు చేయాలి



వైభవానికి ఈ ప్రాంతం అద్దం పడుతుందని, మహా స్థూపం తరువాత ప్రముఖంగా బౌద్ధ భిక్షువుల నీటి అవసరాల కోసం అప్పట్లో ఇక్కడ 11 నీటి తొట్టెలను నిర్మించినట్లు చరిత్ర చెబుతుందన్నారు. వీటితో పాటు రాతి స్తంభములు, వంట శాల, భోజనశాల, విహారాలు, ఉద్దేశిక స్థూపాలు, ప్రధాన బౌద్ధ భిక్షుగది, సమావేశ మందిరం, అర్ధవృత్తాకార చైత్య గృహాలు, గజపుష్టాకార చైత్య గృహాలు, గిడ్డంగి తదితర కట్టడాలు పర్యాటకులు చూడదగినవన్నారు. కాల్చిన ఇటుకలతో ఎంతో సుందరంగా తీర్చిదిద్దిన ఈ నిర్మాణాలు నేటికీ చెక్కు చెదరకుండా కనిపించడం విశేషమని, వీటన్నింటినీ సందర్శిస్తూ టూరిస్టులు కొన్ని వేల ఏళ్లు వెనక్కి వెళ్లిన అనుభూతిని చెందుతారని అనడంలో సందేహం లేదని మంత్రి అన్నారు. ఇక్కడి పర్యాటకులని ఆకర్షించే విధంగా పర్యాటకులకు మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎ.పి.టి.డి.సి మేనేజింగ్ డైరక్టర్ కన్నబాబు, టూరిజం ఈడి రమణ, ఆర్కియాలజీ డిపార్టుమెంట్ అధికారులు పాల్గొన్నారు.

## స్టార్టప్‌లతో యువత ముందకు రావాలి

విశేష కృషిచేస్తున్నారన్నారు. యువతకు పెద్దెత్తున ఉపాధి కల్పన చేసే దిశగా పనిచేస్తున్నామన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం ఖ్యాతి ఖండాతరాలను తాకిందన్నారు. ప్రపంచంలో ఏ మూలకు వెళ్లినా ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థులు మనకి దర్శనమిస్తారన్నారు. ఇటువంటి ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయంలో చదువుకోవడం మీకు లభించిన గౌరవమన్నారు. దీనికి సద్వినియోగం చేసుకుంటూ ఉన్నతంగా రాణించాలని సూచించారు.

కార్యక్రమంలో కొండా రాజీవ్ గాంధీ, స్టూడెంట్ కన్వీనర్ పూడి సాయి చరణ్, కన్వీనర్ ఆచార్య ఎన్.విజయ్ మోహన్, డాక్టర్ ఎన్.ఎం యుగంధర్, డాక్టర్ పల్లవి, సిఎస్‌ఓ మహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



**గ్రేటర్ విశాఖ 95 వ వార్డు సుజాతనగర్ పరిధిలో ఉన్న పాపయ్య రాజుపాలెంలో కొలువై ఉన్న శ్రీ ఉమామహేశ్వర ఆలయానికి ప్రముఖ పారిశ్రామిక వేత్త బోకం శ్రీనివాస్ (నెంబర్ -9) గుడి అభివృద్ధి కొరకు 50,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ మొత్తాన్ని తవ్వాని పాలెం గ్రామ సర్పంచ్ బోకం సోమినాయుడు చేతుల మీదుగా అందజేశారు.**

## ముస్లిం సోదరులకు పేర్ని నాని క్షమాపణ చెప్పాలి

### - గొల్లంగి ఆనందబాబు డిమాండ్



మధురవాడ (విజయభాను న్యూస్) : ముస్లిం మత పెద్దలను అవమాన పరిచేలా మాజీ మంత్రి పేర్ని నాని చేసిన అనుచిత వ్యాఖ్యలపై టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గొల్లంగి ఆనందబాబు మండిపడ్డారు. శనివారం మహా విశాఖ 6వార్డు పరిధిలో గల తన నివాసంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రంజాన్ పర్వదినం రోజున మాజీ మంత్రి పేర్ని నాని ముస్లిం మత పెద్దలను కించపరిచేలా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, పెద్ద దర్గా పండితులు/ఖురాన్ గ్రంథ గురించి, కూలంకుషంగా ముస్లిమ్స్ కు వివరించి చెప్పే,గౌరవం కలిగిన వారి గురుంచి, అగౌరవంగా మాట్లాడటం నానికి తగదని, వారిని ఆర్టిస్ట్ అని సంబోధించడం తప్పని, తక్షణమే మైనార్టీ సంఘాలకు, ముస్లిం మత పెద్దలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, లేని పక్షంలో పార్టీ ఆదేశాల మేరకు మైనార్టీ సంఘాల తరపున మాజీ మంత్రి పేర్ని నాని క్షమాపణ చెప్పే వరకు పోరాటం చేస్తామని అన్నారు.

## ఇకపై ప్రతి 2, 4 సోమవారాలలో మాత్రమే "డయల్ యువర్ మేయర్" కార్యక్రమం, "స్పందన" కార్యక్రమం యధాతధం



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థలో జరిగే "డయల్ యువర్ మేయర్" కార్యక్రమం ఇకపై ప్రతి రెండు, నాలుగవ సోమవారాలలో మాత్రమే జరుగునని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే "స్పందన" కార్యక్రమం యధావిధిగా ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. కావున నగర పరిధిలోని ప్రజలు గమనించగలరని తెలియజేయడమైనది.

## అవినీతి రహిత ఆంధ్రప్రదేశ్‌గా సీఎం జగన్ పాలన

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నారంటే అది వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సహకారమేనని అన్నారు. 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు పాలనలో రాష్ట్రం అదోగతి పాలైందన్నారు. పాదయాత్రలో ప్రజల కష్టాలు గుర్తించి మానిఫెస్టోలోని 98 శాతం అమలు చేశారు. అవినీతి రహిత ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్ పాలనలో స్పష్టంగా కనిపిస్తోందని వైవీ సుబ్బారెడ్డి అన్నారు. 'సీఎం జగన్ కరోనా సమయంలో కూడా ఆర్థిక భారం ప్రజలపై పడకుండా కాపాడారు. మూడేళ్లు జగన్‌మోహన్‌రెడ్డి పాలన చూసి నిద్రపోయిన చంద్రబాబు, లోకేష్ ఇప్పుడు బయటకు వచ్చారు. చంద్రబాబు అధికారంలో ఉంటే తోడుగా కరువు తెస్తారు. చంద్రబాబు ది ఐరెన్ లెగ్. గతంలో చంద్రబాబు గద్దె ఎక్కిన వెంటనే విశాఖకు హుద్‌హుద్ తుఫాన్ తెచ్చారు. చంద్రబాబు మీ జీవిత కాలంలో ఎప్పుడైనా మంచి పనులు చేశారా. ఏపీ ప్రజలు క్విట్ ఏపీ అని చంద్రబాబును.. క్విట్ మంగళ గిరి అని లోకేష్‌ని తిప్పి పంపించారు. మే 11 నుంచి గడప గడకు కార్యక్రమం మొదలవుతుంది. మూడేళ్ల జగన్ పాలనలో అందిన ఫలాలు ప్రజలకు వివరించాలి. రానున్న రోజుల్లో విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ వశం ఖాయం. జెండా మోసిన ప్రతి వ్యక్తికి వైఎస్సార్‌సీపీలో గుర్తింపు ఉంటుంది' అని వైవీ సుబ్బారెడ్డి అన్నారు.

ఈ సమావేశానికి ఉమ్మడి విశాఖ జిల్లా కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, ఐటీ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఇంఛార్జి మంత్రి విడదల రజనీ, విశాఖ జిల్లా అధ్యక్షులు అవంతి శ్రీనివాస్, ఎమ్మెల్సీలు వంశీ కృష్ణ శ్రీనివాస్, వరుదు కల్యాణి, విశాఖ ఎంపీ ఎం.వి.వి సత్య నారాయణ, మేయర్ హరి వెంకట కుమారి, జెడ్పీ ఛైర్మన్ జల్లిపల్లి సుభద్ర హాజరయ్యారు.

# యువతకు చైతన్య స్ఫూర్తి...అల్లూరి జీవితం

## వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి



అల్లూరి చిత్రపటానికి పూలమాల వేస్తున్న వీసీ ప్రసాద రెడ్డి తదితరులు

ఏయూ (విజయభాను న్యూస్) : దేశభక్తిని ప్రోదిగొల్పుతూ యువతకు నిత్య చైతన్య స్ఫూర్తిని రగిలించే శక్తి అల్లూరి సీతారామ రాజు జీవిత చరిత్రకు ఉందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శనివారం ఏయూ సెంటర్ ఫర్ అల్లూరి సీతారామరాజు హిస్టరీ అండ్ ట్రైబల్ స్టడీస్'లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అల్లూరి వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా తన ప్రాణాలను సైతం లెక్కచేయ కుండా అల్లూరి చూపిన తెగువ, పోరాట స్ఫూర్తి యువతకు ఆదర్శంగా నిలుస్తా యన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ మాట్లాడుతూ స్వప్రయోజనాలు ఆశించ కుండా, ప్రజా సంక్షేమం కోసం, దేశ అభ్యున్నతికి పాటుపడిన నాయకులుగా అల్లూరి సీతారామ రాజు నిలుస్తారన్నారు. పరిమిత వనరులతో ప్రజలను సమైక్య పరచి స్వాతంత్ర్య పోరాటం జరిపిన యోధునిగా అల్లూరి సీతారామ రాజు నిలుస్తారన్నారు.

కార్యక్రమంలో న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మి, ఆచార్య కె.సీతామాణిక్యం, పరిశోధకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇగ్నో బిఇడి, బిఎస్సీ నర్సింగ్ ప్రవేశ పరీక్షలు రేపు

**- 2022 విద్యా సంవత్సరానికి రేపు (08.05.2022) ప్రవేశ పరీక్షలు**

**- దేశవ్యాప్తంగా 118 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు - హాల్ టికెట్లు వెబ్సైటు ద్వారా జారీ**

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో)లో 2022 విద్యాసంవత్సరానికి గానూ బిఇడి,బిఎస్సీ నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశానికి రేపు అనగా మే 8వ తేదీన ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తోంది. దేశవ్యాప్తంగా 118 ఎంపిక చేయబడిన పరీక్షా కేంద్రాలలో ఈ ప్రవేశ పరీక్షలు నిర్వహించబడుతున్నాయి. విశాఖపట్నంప్రాంతీయ కేంద్రం పరిధిలో విశాఖపట్నం నగరంలో రెండు, రాజమండ్రిలో ఒకటి చొప్పున పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఆయా కేంద్రాలలో రేపు ఉదయం పది గంటలకు ప్రారంభమయ్యే ఈ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయబడ్డాయి. ప్రవేశ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లు ఇగ్నో వెబ్ సైటు లో ఉంచబడ్డాయి. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ వివరాలు సమర్పించి వెబ్ సైటు ద్వారా హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చు. బిఇడి పరీక్ష ఉదయం 10 గంటలనుండి 12 గంటలవరకు, బిఎస్సీ నర్సింగ్ పరీక్ష ఉదయం 10 గంటలనుండి 12.30 గంటల వరకు జరుగుతాయి.

మరిన్ని వివరాలకోసం ఇగ్నో వెబ్సైట్ చూడవచ్చు లేదా ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని ఈ మెయిలు ద్వారా అత్యవసంగా సంప్రదించవచ్చు.

# దివీస్ కర్మాగారంలో

## జాతీయ భద్రతా వారోత్సవాలు ముగింపు కార్యక్రమం




భీమునిపట్నం (విజయభాను న్యూస్) : కర్మాగారాల్లో ప్రతి విషయాన్ని భద్రతా దృష్టి తో చూసినప్పుడే ప్రమాదాలు నివారించబడతాయి ఇన్ స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డి చంద్రశేఖర్ వర్మ అన్నారు. జాతీయ భద్రతా వారోత్సవాల్లో భాగంగా ముగింపు సమావేశానికి శనివారం దివిస్ యాజమాన్యంలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రతపై నిరంతర పర్యవేక్షణ చేసే పరిశ్రమలలో దివిస్ ముందు వరుసలో నిలుస్తుందని చెప్పారు . అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందించేందుకు సిద్ధం చేసిన నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ ప్రదేశంలో ఎమర్జెన్సీ వ్యాన్ అంబులెన్స్ మొబైల్ టవర్ భద్రత సామాగ్రినీ అన్నింటిని ఒకే చోట ఉంచడం అభినందనీయ మని అన్నారు చుట్టుప్రక్కల గ్రామాల్లోని ప్రజల భాగస్వామ్యం తో భద్రతపై అవగాహన కార్యక్రమాలు సేఫ్టీ డెమో లు మాక్ డ్రిల్ వంటి వాటిని నిర్వహించడం ద్వారా మిగిలిన పరిశ్రమలకు దివిస్ ఒక నూతన మార్గాన్ని ఏర్పరించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మధుసూదనరావు దివి మాట్లాడుతూ పరిశ్రమలో భద్రతకు పర్యావరణ పరి రక్షణ కు యజమాన్యం ప్రాధాన్యత ఇస్తుందని వీటికి అవసరమైన రకాల వనరులను ఏర్పాటు చేస్తుందన్నారు. దివీస్ ఈ హెచ్ ఎస్ జనరల్ మేనేజర్ కె సుబ్బారావు మాట్లాడుతూ భద్రత కోసం గడిచిన రెండు సంవత్సరాలలో అత్యంత ప్రతిష్టాత్మ కమైన 9 అవార్డులు గెలుచుకుందని. అన్నారు. అనంతరం చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న పాటశాల లో భద్రత పై నిర్వహించిన వ్యాస రచన, డ్రాయింగ్ పోటీల్లో గెలు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు అదేవిధంగా భద్రతా వారోత్సవాల్లో భాగంగా ఉద్యోగులకు కార్మికులకు అంతే కాకుండా వారి పిల్లలకు వివిధ అంశాలలో నిర్వ హించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.


భద్రత పై ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జీవివి ఎస్.నారాయణ, పి. చిన్నారావు వైస్ ప్రెసిడెంట్ ఎల్ వి రమణ,ఎస్ దేవేందర్ రావు జనరల్ మేనేజర్లు ఎంఎస్ఎన్.రావు, వై.యస్. కోటేశ్వరరావు, సేఫ్టీ అధికారులు చంద్రశేఖర్ ప్రసాద్, ఈ ఎస్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సింహాద్రి నాథున్ని దర్శించుకున్న పలువురు వైసీపీ నాయకులు









సింహాచలం (విజయభాను న్యూస్) : శ్రీ సింహగిరి సింహాద్రి నాథున్ని శనివారం నాడు వైసీపీ పార్టీకి చెందిన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కే వి ఉషశ్రీ చరణ్ దంపతులు మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ ఈర్ల అనురాధ రీజినల్ ఆర్గనైజర్ ఎం మాధవి వర్మ మరియు మాజీ మంత్రి అవంతీ శ్రీనివాసరావుకుటుంబ సమేతంగా దర్శించుకున్నారు సింహాచలం చేరుకున్న వీరికి కుదేవస్థానం అధికారులు మేల తాళాలు మంగళ వాయిద్యాల నడుమ సాధర స్వాగతం పలుకగా అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కప్పస్తంబ ఆలింగనం లక్ష్మి ఆలయంలో పూజలు జరిపారు బేడా మండపంలో వైధికులు వేధ ఆశీర్వచనం పలుకగా ఆలయ ఈఓ సూర్య కళ స్వామి వారి చిత్ర పటం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# అల్లూరి స్ఫూర్తితో జిఓ నెంబర్ 3 చట్టబద్ధతకై ఉద్యమిద్దాం

## - మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్







అల్లూరి సీతారామరాజు జిల్లా.(విజయభాను) పాడేరు మండల కేంద్రంలో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యా లయంలో అల్లూరి సీతా రామరాజు వర్ధంతి సంద ర్భంగా అల్లూరి సీతారామ రాజు చిత్రపటానికి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఘన నివాళి అర్పించారు. అంతకు ముందు కాసేపు మౌనం పాటించి జోహార్ అల్లూరి అమర్ రహే అల్లూరి సాదిద్దాం అల్లూరి అసాయాలు అంటు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ అల్లూరి సీతారామ రాజు స్ఫూర్తితో యువత ముందకు వచ్చి జి.ఓ నెంబర్ 3 సాధనకు ఉద్యమిద్దామని గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు గిరిజనులకే ఇచ్చే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటం చేయడానికి ప్రతీ ఒక్క గిరిజనుడు సన్నద్ధం కావాలని జిఓ నెంబర్ 3 పై రివ్యూ పిటిషన్ దాఖలు చేయడంలో రాష్ట్ర వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందనీ ప్రతి ఆదివాసీ సోదరులు అర్థం చేసుకుని మెల్లోవలసిన సమయం ఆసన్న మైందని ప్రజా పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం చేసుకొగలమని రాబోయే రోజుల్లో వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ కడుతూ రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలకై పోరాటానికి సన్నదాం కావాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అల్లూరి స్ఫూర్తితో ఉద్యమానికి సిద్దం కావాలని యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అరకు నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు పలసి శశి భూషణ్ నాయుడు, దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,అండిభ సర్పంచ్ తమర్లా సత్యనారయణ, అరకు పార్లమెంట్ ఐటీడీపి ప్రధాన కార్యదర్శి కూడ వెంకటరావు,అరకు పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నరంజి ప్రసాద్,పెదబయలు మండల మహిళ అధ్యక్షురాలు కిముడు మహేశ్వరీ,టీడిపి సీనియర్ నాయకులు కర్జా అచ్చిబాబు, త్రినాథ్,రాజు, మురళి, సూర్యం, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# పుదుచ్చేరి స్పీకర్ బృందం యానాం లో పర్యటన



యానాం (విజయభాను న్యూస్) : కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి అసెంబ్లీ స్పీకర్ ఎబలం సెల్వం, ఎమ్మెల్యేలు ఎం శివ శంకర్, అశోక్ బాబు తో పాటు పలువురు బీజేపీ నాయకులు యానాం లో పర్యటించారు. స్థానిక పరిపానాధికారి కార్యాలయం వద్ద శనివారం ఉదయం స్పీకర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు మధ్యాహ్నం డాక్టర్ ఎస్ ఆర్ కే కళాశాలలో సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తో పాటు స్పీకర్ ,ఎమ్మెల్యేలు,స్థానిక పరిపాలనాధికారి అమన్ శర్మ లు పాల్గొని 158 మంది వృద్ధులకు పించన్లు పంపిణీ చేశారు అదేవిధంగా కుటుంబ నియంత్రణ లో భాగంగా ఒకరు లేక ఇద్దరు ఆడపిల్లలకు అందించే ఆర్థిక సహాయం 70మంది, ఆడపిల్లల వివాహనికి పుదుచ్చేరి ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని వందమంది కి అందజేశారు అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ,దరియాల తిప్ప వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు వందలాది దోమతెరలు అందజేశారు ఈకార్యక్రమంలో సూపర్నెంట్ ఆఫ్ పోలీస్ బాలచంద్రన్, సాంఘిక సంక్షేమ శాఖ ఆర్గనైజర్ సిహెచ్ రామజోగి, వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ గణేషన్, ఖాన్, ఏవో జ్యోగిరాజు, బాబీలు, మాజేటి సత్య భాస్కర వెంకటేశ్వర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తాం



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : గ్రామాభివృద్ధే ద్యేయంగా పనిచేస్తామని సర్పంచ్ సియాద్రి బుజ్జి , ఎంపీటీసీ నగిరెడ్డి నాగేశ్వర రావు అన్నారు. మండలంలో చీమాలపల్లిలో పంచాయతీ నిధులు, ఎన్ ఆర్ జిఎస్ నిదులుతో సుమారు పదిలక్షలతో డ్రైనేజీ పనులు చేసినట్లు వారు శనివారం తెలిపారు.

ఈ కార్య క్రమంలో స్కూల్ కమిటి చైర్మన్ నాగేష్, గోవింద తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను
## సంపాదకీయం

### మనోనిగ్రహమే మహా సాధనం !

'ఎవరో వస్తారని, ఏదో చేస్తారని, ఎవరూ వృథాగా కాలం వెళ్లబుచ్చకూడదన్నది' మన పూర్వీకుల సందేశం. నిరంతరాయంగా, ధర్మబద్ధంగా మన కర్తవ్యాలను నిర్వహిస్తూనే 'ఆత్మోద్ధరణ' దిశగా ప్రయాణించాలి. మళ్లీ మళ్లీ పుడుతూ చనిపోయే ('పునరపి జననం, పునరపి మరణం') కర్మబంధాలలో చిక్కుకొని అలమటించే పరిస్థితిని తెచ్చుకోకూడదు. ఈ మేరకు, 'విముక్తి (మోక్షం) కలిగించే తరుణోపాయాన్ని గీతాచార్యుడే మనకు సూచించాడు.

ఉద్ధరేదాత్మ నాత్మానం నాత్మానమవ సాదయేత్
ఆత్మైవ హ్యాత్మనోబంధుః ఆత్మైవ రిపురాత్మనః?
భగవద్గీత (6-5)

సంసార సాగరం నుంచి మనల్ని మనమే ఉద్ధరింపజేసుకోవాలి. లోకంలో మనకు మనమే మిత్రులం, మనకు మనమే శత్రువులం. బయటి శత్రువులను సామదాన భేదదండోపాయాలతో జయించవచ్చు. కానీ, శరీరం లోపలి అంతశ్శత్రువులను జయించడం చాలా కష్టం. ముఖ్యంగా మనసును జయిస్తే అదే మంచి మిత్రుడౌతుంది. జయించలేకపోతే అదే మన పాలిట శత్రువువలె మారి, మనల్ని కుంగదీస్తుంది. మానవులకు అతిపెద్ద శత్రువులైన 'కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యం' (అరిషడ్వర్గాలు) అనేవి మనలోనే ఉంటాయి. ఈ అంతర్గత శత్రువులు బాహ్యమైన వాటికన్నా ఎంతో హానికరమైనవి, నిర్దాక్షిణ్యమైనవి.

ఆత్మకు ఆత్మయే బంధువు, ఆత్మకు ఆత్మయే శత్రువు. ఎవరికి దాహమేస్తే వారే నీళ్లు తాగినట్లుగా ఎవరి సాధన వాళ్లే చేసుకోవాలి. ఎవరి జ్ఞానాన్ని వాళ్లే సంపాదించుకోవాలి. సద్గురువులను ఆశ్రయించి ధ్యానసాధన చేయాలి. గురు ముఖతఃగానీ, సద్గ్రంథాధ్యయనం వల్లగానీ ఆత్మజ్ఞానాన్ని పొందినవారే ఆత్మోద్ధరణ చేసుకోగలుగుతారు. ఏ విత్తనం నాటితే అదే మొక్క మొలిచినట్లు మనం ఏ విధమైన కర్మలు చేస్తుంటామో అదేవిధమైన ఫలితాలను పొందుతాం. గురువు, శాస్త్రం, దైవం కూడా చివరికి మన ఆత్మోద్ధరణకు దారి చూపేంతవరకే పరిమితం. మన కాళ్లతో మనమే నడిచినట్లు, మన కండ్లతో మనమే చూస్తున్నట్లు, మన ఆకలిని మనమే తీర్చుకుంటున్నట్లు మనల్ని మనమే ఉద్ధరింపజేసుకోవాలి.

మనసు చంచలమైంది. ఒకవంక మంచిపనుల వైపు, మరొక వంక చెడు ఆకర్షణలవైపు అది లాగుతూ ఉంటుంది. ఇంద్రియ నిగ్రహాన్ని ప్రయత్న పూర్వకంగా సాధించిన మనిషి మహోన్నతుడవుతాడు. ఇంద్రియ వ్యామోహంలో చిక్కుకున్నవాడు పతితుడవుతాడు. దశకంఠుడైన రావణుడు పది రకాలుగా ఆలోచించేవాడట. అతని నాలుగు తలలు మంచివైపు ఉంటే, ఆరు తలలు చెడువైపు లాగేవట. ఇంద్రియ చాపల్యమే మనిషి పతనానికి హేతువవుతుందన్నది నిజం. కాంచనాన్నీ (బంగారం), గాజు ముక్కనీ సమానంగా చూడగలిగిన శ్రీ రామకృష్ణ పరమహంస లాంటి మహానుభావులు లోకంలో చాలా అరుదుగా ఉంటారు. వివేకం, వైరాగ్యం కలిగినవారే మనసును జయించగలుగుతారు. అలా, మనోనిగ్రహం కలిగినవానికే మనసు మిత్రునిలాగా మారిపోతుంది. తన ఆప్తమిత్రుడు, బాల్య స్నేహితుడైన శ్రీ కృష్ణుని ఏదో అడగాలనే కోరికతో కుచేలుడు వెళ్లినా, స్వామి దివ్యత్వాన్ని కండ్లారా చూశాక, ఏమీ కోరకుండానే వచ్చేస్తాడు. అడగకుండానే ఐష్టైశ్వర్యాలనూ ప్రసాదిస్తాడు శ్రీకృష్ణ పరంధాముడు. అనన్య స్నేహభక్తి కుచేలునిదైతే, ఆశ్రిత వత్సలత పరమాత్మ తత్త్వం.

మనిషి ఎల్లవేళలా ధర్మబద్ధమైన, సకల ప్రాణి హితమైన కర్మలనే ఆచరించాలి. మనం చేస్తున్న పనులెలాంటివో ఎప్పటికప్పుడు సరిచూసుకుంటూ ఉండాలి. సాధనతో జ్ఞానాన్ని సమీకరించుకోవాలి. సృష్టిలోని ప్రతి ప్రాణినీ పరమాత్మ స్వరూపంగా చూస్తూ, ప్రేమభావంతో మెలగాలి. అమూల్యమైన కాలాన్ని వృథా చేయకుండా నిరంతరం సత్కర్మాచరణలతో మనసును అదుపులో ఉంచుకోవాలి. నకారాత్మక మనోభావాల (నెగెటివ్ థాట్స్) ప్రభావం వల్లనే ఒత్తిడి, కోపం, విపరీత ధోరణులు, దీర్ఘకాలిక అనారోగ్యం వంటివి కలుగుతాయని మనస్తత్వ శాస్త్రవేత్తలూ అంటారు.

# అగ్రిగోల్డ్ భూముల ఆజమాషీ పై చర్యలు తీసుకోండి

### సి ఐ డి ఎస్పీ కి అగ్రిగోల్డ్ అసోసియేషన్ నేతలు వినతి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : కోర్టు జప్తు లో ఉన్న యారాడ అగ్రిగోల్డ్ భూములపై ప్రైవేటు వ్యక్తుల అజమాషీ పై చర్యలు తీసుకోవాలని సి ఐ డి ఎస్పీ కి అగ్రిగోల్డ్ కస్టమర్స్ & ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఇవి నాయుడు ఆధ్వర్యంలో మాణిక్యాలరావు, పాత్రుడు, మధుసూధనరావు, మంగరాజు, సురేష్, అప్పారావు తో పాటు పలువురు నాయకులు శనివారం ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో 19 లక్షలకు పైగా పేద, మధ్యతరగతి ఖాతాదారుల నుంచి అగ్రిగోల్డ్ యాజమాన్యం సేకరించిన వేల కోట్లు ధనం తో కొన్న అగ్రిగోల్డ్ ఆస్తులు కోర్టు ద్వారా జప్తు చేయబడినప్పటికీ, వాటిపై యాజమాన్యం యొక్క బినామీ వ్యక్తులు పెత్తనం చెలాయిస్తున్నారని సి ఐ డి ఎస్పీ కి తెలియజేశారు. విశాఖపట్నం జిల్లా గాజువాక మండలం యారాడ సమీపంలో గల వందల కోట్ల విలువైన భూముల్లో రిసార్ట్ పేరుతో యదేచ్ఛగా వ్యాపారం సాగిస్తు లక్షలాది రూపాయలు సంపాదిస్తున్నారని తెలిపారు. కోర్టు ద్వారా జప్తు ఆస్తులపై ప్రైవేటు వ్యక్తుల అజమాయిషీ కి అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు. పేదల కష్టం ద్వారా సంపాదించిన ఈ విలువైన ఆస్తులు ఇప్పుడు అన్యాక్రాంతం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా జరిగితే బాధితులకు న్యాయం జరిగేదెప్పుడని, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని కోర్టు జప్తు చేయబడిన అగ్రిగోల్డ్ ఆస్తులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. యారాడ లో అగ్రిగోల్డ్ ఆస్తుల పై ప్రైవేటు వ్యక్తుల అజమాషీ పై విచారణ జరిపి తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అనేక చోట్ల కోర్టు జప్తు చేయబడిన అగ్రిగోల్డ్ ఆస్తులను కాపాడాలని , ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఉన్న ఆస్తులను వెంటనే స్వాధీనం చేసుకోని ఖాతాదారులకు న్యాయం చేయాలని సిఐడి అధికారులను ఈ సందర్భంగా కోరారు.



విశాఖపట్నం సిటీ ఎడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ - (అడ్మిన్) గా ఎం. రామ కృష్ణరాజు శనివారం బాధ్యతలు స్వీకరించడం అయినది. 1989 బ్యాచ్ కి సంబంధించిన ఎం.రామ కృష్ణరాజు గతంలో విశాఖపట్నం సిటీ లో వివిధ స్థాయిల్లో పని చేశారు.

## జోన్-5లో బహిరంగ వేలం వాయిదా

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ జోన్-5, జ్ఞానాపురం కార్యాలయంలో తేది.07-05-2022న ఉదయం 11 గంటలకు జరగవలసిన దుకాణాలు, వాణిజ్యసముదాయముల బహిరంగ వేలంలో పాటదారులు ఎవ్వరూ పాల్గొనందున మరల తేది.18-05-2022 నాటికి వాయిదా వేయడమైనదని, అలాగే తేది.07-05-2022న జరగవలసిన జ్ఞానపురం పెట్రోల్ బంకు వేలంపాటను నిలుపుదల చేయవలసినదిగా హై-కోర్టు నుండి ఉత్తర్వులు వచ్చినందున ఆ వేలంపాటను నిలుపుదల చేయడమైనదని జోనల్ కమిషనర్ తెలియజేశారు. ఇతర వివరాలకు జోన్-5 కార్యాలయం పనివేళలలో పర్యవేక్షకుని సంప్రదించవలసినదిగా కోరడమైనది.

## సమయం

### సూర్యదేవ దండం

శిరస్సొంచి మొక్కేము సూరుడుకి
సరస్సులో గంగతో - దోసెళ్ళు నీళ్ళతో
దయ సూపవయ్య స్వామి
క్వారీ కొండల్లో - రాళ్ళ బరువు పనివున్నా?
కందకాలు తవ్వుల్లో - గునపాలు చేతున్నా?
బుగ్గి, బురదల్లో - ఒడలిరగ శ్రమగున్నా?
తోడు, నీడ - నీదేనయ్యా...
పనిలో మునిగితే - వేళ్ళేంటో తెలియదు
పగలంత వెలుగుతో - పనితలపే వుండును
వెలుతురు సోకి - శ్రమలే వేగం
పనిలో చేతులు - శ్రమకే భాగం.
గమ్మెత్తు గున్నది - ఈ పొద్దు పొద్దా...
గుంకుపోతున్నావా - పొద్దంత వెలుగుతో...
పొద్దు మునిగేవరకు - ముద్దుల పొద్దా...
పొద్దల్ల పాటుతో - మాసద్దా...
పుడమి నందు పుట్టాము - శ్రమ కోరి
శ్రమలుతోను - పుణ్యానికేగి
సట్టెలతో సల్లంది - ఉట్టెలతో పట్టుకొని
పొద్దుటేళ గూడిడిచి - బయవెళ్ళేము
మల, మల - ఎండలోన
చెమటలతో - ఎంతైన
తప్పదు సుమా...
ఈ పాటు?
నడుచును సుమా...
మా తోటు?
ఎగుడు, దిగుడు కొండైనా...
బండ బరువు లావైనా...
పనిభారం - మాదే కాదా?
సూర్యస్వామి...
సూర్య దేవ...

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు

## పంచాంగం

మాసం : వైశాఖ ; తిథి : సప్తమి ప.12.50; పుష్యమి ప.11.32; రా.వ.1.13ల 2.57.

ఆదివారం 08-05-2022

a **మేషం** : మీ వాగ్ధాటి, నిజాయితీలు ఎదుటివారిని ఆకట్టు కుంటాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదు. ప్రచార సాధనాలు, రవాణా రంగాల్లో మీ పెట్టుబడులు సత్ఫలితాల నిస్తాయి.

b **వృషభం** :బంధు మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. మీ శ్రీమతి సలహా పాటించడం వల్ల ప్రయోజనం ఉంటుంది. దీర్ఘకాలికంగా ఆగిపోయిన ధనం చేతికి వస్తుంది. లక్ష్య సాధనపై దృష్టి పెట్టడానికి సరైన సమయం. స్థిరాస్తుల అభివృద్ధి, కొనుగోలు యత్నాల విషయాలలో పునరాలోచన అవసరం.

c **మిథునం** :ఆర్థిక పరిస్థితి నిరాశ పరుస్తుంది. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. బంధు మిత్రుల నుంచి విమర్శలు ఎదుర్కొంటారు.

d **కర్కాటకం** : మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగలకు ఇంటర్వ్యూలలో మెళుకవ అవసరం. ఖర్చులు అధిక మవుతాయి.e **సింహం** :ఆత్మీయుల మధ్య కానుకలు పరస్పరం ఇచ్చిపుచ్చు కుంటారు. నూతన వ్యాపా రాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. అవగాహన లేని విషయాలకు దూరంగా ఉంటే మంచిది. దంపతుల మధ్య కొత్తకొత్త విషయాలు చర్చకు వస్తాయి. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధిక మవుతాయి.

f **కన్య** : వ్యాపారాల్లో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. నిరుద్యో గులు ఇంటర్వ్యూల్లో రాణిస్తారు. మీ శ్రమకు తగిన గుర్తింపు, ప్రతిఫలం లభిస్తాయి. మీ మాటకు ఇంటా బయటా ఆదరణ పెరుగుతుంది.

g **తుల** : నూతన పరిచయాలు, సంబంధ బాంధవ్యాలు మీ పురో భివృద్ధికి ఎంతగానో సహకరిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ఆటంకాలను అధిక మిస్తారు. స్త్రీలకు ఆరోగ్యంలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు అశా జనకం.

h **వృశ్చికం** : స్త్రీలు పని దృష్ట్యా ఒత్తిడి, చికాకులకు ఎదు ర్కొంటారు. ఏ విషయంపై అయినా స్పందించే ముందు పరిణామాలు ఎలా ఉంటాయో మరొక్క సారి ఆలోచించండి. నిరుద్యోగులు నిరాశ, నిస్పృహలకు లోనవు తారు.

i **ధనుస్సు** : స్త్రీలు, గృహోపకరణాలకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు.

j **మకరం** : మీ అభిప్రాయాలకు తగిన వ్యక్తితో పరిచయా లేర్పడతాయి. స్వయంకృషితో వ్యాపారాలలో బాగా రాణిస్తారు.

k **కుంభం** : వృత్తి కళా రంగాలలో మీ ప్రాధాన్యత అధికమవుతుంది. అనుకోని మార్పులు ఏర్పడటంతో రోజువారీ మీ కార్య క్రమాలు సకాలంలో జరుగక అసహనం పెరుగుతుంది.

L **మీనం** : ఇంటా బయటా కూడా తలపెట్టుకున్న పనులకు ఆటంకాలు తప్పక పోవచ్చు. స్థిర చరాస్తుల అభివృద్ధికి ప్రణాలికలు సిద్ధం చేస్తారు. చేపట్టిన పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కొంటారు. మీ వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందు లెదుర్కొంటారు.

# రసరమ్యం...రాఘవేంద్ర చరితం

## సంకీర్తన



శ్రీరాఘవేంద్రులు జ్ఞాన సంపన్నుడు, సిద్ధ పురుషుడు. పిలిస్తే పలికే ప్రత్యక్ష దైవం. మంత్రాలయంలోని బృందావన సన్నిధానంలో భక్తులు పొందే శాంతి సంతృప్తుల మాటల కందనివి. అలజడి, అశాంతి, ఆందోళనలతో నిండిన నేటి కుహనా నాగరిక సమాజానికి అటువంటి సత్పురుషుల సాహిత్యం, సాన్నిహిత్యం, సాన్నిధ్యం ఎంతో అవసరం. అది నిరంతరం వెలిగే అఖండ జ్యోతి. ఈ చిన్న శ్లోకం శ్రీ రాఘవేంద్రుల వ్యక్తిత్వాన్ని దైవత్వాన్ని శక్తిమత్త్వాన్ని సూచిస్తుంది.

**ఆరాధ్యదైవం**

మధ్వ సాంప్రదాయంలో ఆధ్యాత్మికంగా అత్యున్నత స్థాయికి చెందిన యతివరేణ్యుడు శ్రీ రాఘవేంద్రస్వామి. నిత్య సత్య చైతన్యమూర్తి. భౌతికంగా కనిపించకపోయనా తన దివ్య మహిమలతో, లీలలతో ఆశ్రిత భక్తకోటికి దయామయుడుగా ఆపద్బాంధవుడుగా, రక్షకుడుగా ఆరాధ్య దైవమైనాడు. శ్రీ రాఘవేంద్రస్వామి పీఠాధిపత్యం వహించిన తర్వాత అంతవరకు సమతీంద్ర మఠంగా ఉన్నది రాయ మఠంగా మార్పుచెందింది. గత జన్మలలో దేవతాగణంలో శంకువరుణుడనీ, తదుపరి భక్తప్రహ్లాదుడనీ, ఇటీవలి కాలంలో వ్యాసరాయలనీ శ్రీ రాఘవేంద్రుని గురించి మధ్వ సంప్రదాయం విశ్వాస పూర్వకంగా భావిస్తుంది. దానిని కర్నాటక హరిదాస సంప్ర దాయం కూడా సమర్థిస్తుంది.మధ్వ గురుపరంలో శ్రీరాఘ వేంద్రులది విశిష్టస్థానం. జీవసమాధి చెంది మూడువందల ఏళ్లు దాటినప్పటికీ ఆయన శక్తి ప్రభావం నిత్య నూతనంగా వర్ధిల్లుతున్నదనడానికి నిరంతరాయంగా భక్తి ప్రపత్తులతో బృందావన దర్శనానికి వస్తున్న అపార జన సందోహమే సాక్ష్యం.పేదరికంతో మగ్గిన స్వామి శ్రీ రాఘవేంద్రస్వామి 1571లో కాంచీపురం సమీపం లోని భువనగిరిలో నిరుపేద కుటుంబంలో పవిత్రవర్తనులైన తిమ్మన్నభట్టు, గోపికాంబ దంపతులకు జన్మించాడు. తల్లిదండ్రులుపెట్టిన పేరు వెంకట నాధుడు. వీరి తాతగారు శ్రీకృష్ణదేవరాయల ఆస్థాన వైణికుడిగా వుండేవారు. వెంకటనాథుడి బాల్యంలోనే తల్లిదండ్రులు గతించారు. బావగారైన లక్ష్మీనారాయణ చేరదీశాడు. బావగారి పెంపకంలోనే వెంకటనాథుడు సర్వశాస్త్ర పారంగతుడయ్యాడు. యుక్తవయసు రాగానే సరస్వతి అనే కన్యతో వివాహమైంది. ఓ పిల్లవాడు కూడా పుట్టాడు. కాని వెంకటనాధునికి దరిద్రం దావాలనంలా చుట్టుముట్టింది. ఆదుకునేవారెవరు లేరు. నిస్సహాయ స్థితిలో వెంకటనాధుడు భార్యాబిడ్డలతో కలిసి కుంభకోణం చేరుకున్నాడు. అనూహ్యంగా అక్కడ తాత్కాలికంగా బసచేసిన సుధీంద్ర తీర్థులవారి ఆశ్రయం లభించింది.

సుధీంద్రుడు కొత్త శిష్యుడైన వెంకట నాధుని ఎంతో ప్రేమగా ఆదరించాడు. శిష్యుని అసమాన్య ప్రజ్ఞాపాటవాలకు ఆశ్చర్యపోయాడు. అతని మేథాశక్తిని, శాస్త్ర జ్ఞాన ప్రావీణ్యాన్ని అభినందిం చకుండా ఉండలేకపోయాడు. జ్ఞాన వరిష్టుడైన వెంకటనాధుని వినయ విధేయతలు చిత్తశుద్ధీ గురువైన సుధీంద్ర యతీం ద్రులను బాగా ఆకర్షించాయి.వయోభారంతో వున్న సుధీంద్రులు శిష్యుడైన వెంకటనాధుని ఒకరోజు చేరపిలిచి వెంకట నాథా! నేను వృద్ధాప్యంలో ఉన్నాను. ఈ శరీరం నేడోరేపో అన్నట్టుగా ఉంది.

రామచంద్రమూర్తి ఆరాధన నిరంతరాయంగా కొనాగించేందుకు నా తర్వాత ఈ పీఠాధిపత్యం నీవు వహించాలి అని తన మనసులోని కోరికను బయట పెట్టాడు. తకు భార్యాబిడ్డలున్నారని కుటుంబ పోషణ చేసి వారిని సుఖపెట్టడం తన బాధ్యత అని తన అశక్తతను వెల్లడించాడు వెంకటనాథుడు. గురువుగారి కోరికను తీర్చలేకపోతున్నందుకు వ్యాకులపడుతూ ఇంటికి చేరు కున్నాడు. భార్యకేమీ చెప్పలేదు.

# డిప్యూటీ సీఎం బూడిని కలిసిన పరవాడ జడ్పీటీసి పియస్ రాజ్



పరవాడ (విజయభాను న్యూస్) : ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ ,గ్రామీణా భివృద్ధి శాఖమంత్రివర్యులు బూడి ముత్యాల నాయుడుని అయన స్వగ్రహమైన తారువా గ్రామంలో శుక్రవారం విశాఖ జిల్లా పరిషత్తు స్టాడింగ్ కమిటి సభ్యులు మరియు పరవాడ జిల్లా ప్రాదేశిక సభ్యులైన పి.యస్ .రాజు మర్యాద పూర్వ కంగా కలసారు. అనంతరము పరవాడ మండలములో గల కొన్ని ముఖ్యమైన సమస్యలు కోనంచర్చించారు.మండల అభివృద్ధికి సహకరించాలానీ ఈసందర్భంగా పరవాడ జడ్పిటిసి పియస్ రాజ్ ఉప ముఖ్యమంత్రి వర్యులు బూడి ముత్యాలు నాయుడును కోరారు.

## మాజీ భీమిలీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోరాడ నాగభూషణరావు సస్పెన్షన్ ఎత్తివేయాలి లేదంటే రాజీనామాలకు సిద్ధం

ఆనందపురం(విజయభాను న్యూస్) : భీమిలి నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు, మాజీ భీమిలీ మార్కెట్. కమిటీ చైర్మన్ కోరాడ నాగభూషణరావు ను పార్టీ అధిష్టానం కారణం లేకుండా టిడిపి నుండి సస్పెండ్ చేయడంపై టీడీపీ సీనియర్ నాయకులు, ఎంపీటీసీలు మండి పడు తున్నారు. ఏ కారణం చేత సస్పెన్షన్ వేటు వేసారో తెలియడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అధి కారంలో లేనప్పటికీ గత మూడేళ్లుగా భీమిలీ నియోజకవర్గంలోని, భీమిలి,ఆనందపురం పద్మనాభం మండ లాల్లో లక్షలాది రూపాయలు వ్యయం చేసి సేవా కార్య క్రమాలను అతను అతని కుమారుడు కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ లు తో పార్టీ ఉనికిని కాపాడుకుంటూ వస్తే వారికి ఇచ్చిన బహుమతి ఇదా అని ప్రశ్నించారు. పార్టీ తక్షణమే సస్పెన్షన్ ను వెనక్కి తీసుకోకపోతే నియోజకవర్గంలో టిడిపి కనుమరుగవక తప్పదని హెచ్చరించారు. ఒక వ్యక్తి చెప్పిన మాటలకు తలొగ్గి పార్టీ అకారణంగా సీని యర్ నాయకుడిని గుర్తించకుండా అవ మాన పాలు చేయటం ఎంతవరకు సమంజసమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపిటిసి అభ్యర్థులుగా గెలిచిన బంటుబిల్లి అప్పలస్వామి, దొంతల కనకరాజు, కొట్యాడ రమాదేవి, పడాల అప్పలనాయుడులు మాట్లాడుతూ సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో కోరాడ నాగభూషణరావు అందరికీ ఎంతో ఆర్థిక సహాయం అందించి మా గెలుపుకు విశ్రాంతి లేకుండా శ్రమిం చారని అతనికి మేము ఎల్లప్పుడూ రుణ పడి ఉంటా మన్నారు. అతను చేసిన మేలు ఎప్పటికీ మర్చిపోమన్నారు. గురు తుల్యులు తో సమానమైన కోరాడ నాగ భూషణరావు పై సస్పెన్షన్ ఎత్తివేయక పోతే తమ పదవులకు, టీడీపీ సభ్యత్వానికి రాజీనామా చేస్తామని హెచ్చరించారు.

# వేడుకగా శ్రీ సత్యదేవుని ప్రాకార సేవ



అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శనివారం సందర్భంగా శ్రీ సత్యదేవుని ప్రాకార సేవ వేడుకగా నిర్వహించారు.ముందుగా శ్రీ స్వామి, అమ్మ వార్ల ఉత్సవ మూర్తులను వివిధ రకముల సుగంధభరితమైన పుష్పములతో అలంకరించి తిరుచ్చి వాహనంపై ఆశీనులు గావించి వేదపండితుల మంత్రోచ్ఛరణ, మంగళ, వాయిద్యాల నడుమ తూర్పు రాజ గోపురం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ గావించారు.

ఈ కార్యక్రమంలో...

వేద పండితులు, అర్చకులు మరియు దేవస్థానం సూపరిం టెండెంట్ తాడి.గుర్రాజు, అధికారులు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్షత్రియ భవనం లో మన్య వీరుడు 125వ వర్ధంతి కార్యక్రమం



అల్లూరి జిల్లా. (విజయభాను)పాడేరు. విశాఖపట్నం జిల్లా విశాఖపట్నం క్షత్రియ భవనం లో మన మన్యం వీరుడు , స్వతంత్ర సమరయోధుడు శ్రీ అల్లూరి సీతారామరాజు 125వ వర్ధంతి పురస్కరించుకొని ఆయన విగ్రహానికి కురుసా ఉమ మహేశ్వర రావు బి.జె.పి రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది.

# ఏయూను సందర్శించిన రాజ్‌భవన్ అధికారి



నరసింహంను సత్కరిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి

ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని రాజ్‌భవన్ లైజన్ అధికారి టి.వి నరసింహం శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా ఏయూలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి వివరించారు. అనంతరం నరసింహంను ఏయూ తరపున సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘ రాష్ట్ర అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా అల్లూరి సీతారామరాజు వర్ధంతి కార్యక్రమం




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్ అధ్యక్షతన ఈరోజు శనివారం మన్యం వీరుడు స్వతంత్ర సమర యోధులు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా సంఘ సభ్యులు అందరూ కలిసి పూర్ణ మార్కెట్ దుర్గాలమ్మ గుడి దగ్గర గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా అధ్య క్షులు కొణతాల శ్రీనివాస్ మాట్లా డుతూ బ్రిటిష్ వారిని భారతదేశం నుండి తరిమి తరిమి కొట్టిన వీరుడు ధైర్యశాలి అల్లూరి సీతారామరాజు ఆయన ఆద ర్శంగా తీసుకునే విఫలం పుట్టిం దని ఆయన మన జిల్లా వాసి అని చెప్పుకోవడానికి మనం దరం ఎంతో గర్వ పడాలని ఆయన ఆదర్శాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షురాలు మాజీ కార్పొరేటర్ ఆలేటి హేమలత సంఘం సలహాదారు సిహెచ్ వెంకటేశ్వరరావు బి.లక్ష్మి కె.కాత్యాయిని ఆదినారాయణ బి.గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు గ్రామ ఉప సర్పంచ్ జల్లూరి వెంకట రాజ్యలక్ష్మి విశాఖ ఎస్సీ ఎస్టీ న్యాయవాదులు సన్మానం



సింహాచలం (విజయభాను న్యూస్) : అంబేడ్కర్ భవన్ లో జరిగిన జిల్లా ఎస్సీ, ఎస్టీ న్యాయవాదుల సంఘం ఆత్మీయ సమావేశం లో అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం కొత్తూరు గ్రామ ఉప సర్పంచ్ జల్లూరి వెంకట రాజ్యలక్ష్మి కి ఆత్మీయ సన్మాన సత్కారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నార్ కౌన్సిల్ సభ్యులు బైపా అరుణ్ కుమార్, సంఘ అధ్యక్ష కార్య దర్శులు, వాగుపల్లి చిన్నారావు, కె.దేముడు, చోడవరం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ రమాదేవి ,అనకాపల్లి కోర్టు ఏజీపీ జి.పరదేసి, ప్రముఖ న్యాయవాది జె.సి. రామకృష్ణ ఎంపిటిసి కుంచే మధు మరియు అధిక సంఖ్యలో న్యాయవాదులు మహిళా న్యాయవాదులు, పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో సీనియర్ న్యాయవాది బైపా అరుణ్ కుమార్ మాట్లా డుతూ మన న్యాయవాదులు అందరు సమా జానికి సేవలు అందించాలని మీరందరు అత్యున్నత స్థాయికి ఎదగాలని కోరారు.

## ఎన్‌సీఎల్ ఎండీ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ లక్ష్మివేణు

విశాఖపట్నం(విజయభాను న్యూస్) : దేశపు సుప్రసిద్ధ ఆటో విడిభాగాల తయారీదారులలో ఒకటైన సుందరం కేటాన్ లిమిటెడ్ (ఎన్‌సీఎల్)కు మేనేజింగ్ డైరెక్టర్ గా నేడు జరిగిన బోర్డ్ సమావేశంలో డాక్టర్ లక్ష్మి వేణు బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు సుందరం కేటాన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గా డాక్టర్ వేణు బాధ్యతలు నిర్వర్తించారు. దాదాపు ఓ దశాబ్ద కాలంగా సుందరం కేటాన్ ను డాక్టర్ లక్ష్మి వేణు ముందుండి నడిపిస్తున్నారు. అంతర్జాతీయంగా సుందరం కేటాన్ విస్తరించడంలో అత్యంత కీలకమైన పాత్రను పోషించారామె. అంతేకాదు, వోల్వో, హ్యుందాయ్, డైమ్లెర్, కమ్మిన్స్ లాంటి సంస్థలతో లోతైన సంబంధాలను నిర్మించడంలోనూ ఆమె అనన్యసామాన్యమైన పాత్రను పోషించారు. ఈ సందర్భంగా సుందరం కేటాన్ ఛైర్మన్ ఆర్ గోపాలన్ మాట్లాడుతూ వినియోగదారులను లోతుగా లక్ష్మి అర్థం చేసుకోవడంతో పాటుగా అంతర్జాతీయంగా వినియోగ దారులతో బలమైన సంబంధాలు ఏర్పడటంలోనూ ఆమె కీలకంగా వ్యవహరించారన్నారు.

## 3 జిల్లాల కో ఆర్డినేటర్ వైవిసుబ్బారెడ్డిని కలిసిన సిఇసి సభ్యులు పైలా



పరవాడ(విజయభాను న్యూస్): విశాఖపట్నం విమానాశ్రయం లో విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామ రాజు జిల్లాల కో ఆర్డినటర్ గా నియమితులై విశాఖ విచేస్తున్న సందర్భంగా వై.వి సుబ్బారెడ్డి ని వైసిపి రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరము దుశాలువాతో ఘనంగా సత్కరించారు.

## అల్లూరి సీతారామరాజు కి నివాళి


భీమునిపట్నం (విజయభాను న్యూస్) : అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా భీమునిపట్నం అల్లూరి సీతారామరాజు పార్క్ ఆయన విగ్రహానికి, ఆమ్ ఆద్మీ పార్టీ భీమిలీ ఇన్చార్జ్ నిమ్మకాయల భాస్కర్ పూల దండ వేసి నివాళి అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు కేవలం 27 ఏళ్ళ వయసు లోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్నాడనీ . అటువంటి వీరులను చూసి నేటి యువత స్ఫూర్తితో పొందాలని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.

## అప్పన్న ను దర్శించుకున్న ప్రముఖ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్




సింహాచలం (విజయ భాను న్యూస్) : శీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని ప్రముఖ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి జాతీయ అంతర్జాతీయ ఛాంపియన్ షిప్ లో పలు టైటిల్స్ విజేత 17 సంవత్సరాలకే పీ హెచ్ డి అభ్యాసం ప్రారంభించిన "చైల్డ్ ప్రాడిజి" నైనా జైస్వాల్ శనివారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు సాధర స్వాగతము పలికి ముందుగా కప్ప స్తంభం ఆలింగనం చేయించి నాద స్వర లతో బేడా ప్రదక్షణ చేయించి స్వామివారి దర్శనం తదుపరి వేద పండి తులచే వేద ఆశీర్వచనము చేయించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు.



# లారస్ ల్యాబ్స్ లిమిటెడ్ కి 2021 ఈటీ అవార్డ్స్

పరవాడ (విజయభాను న్యూస్) : విజేతలు కష్ట సమయాల్లో కూడా మోసం చేయరుఅనిఈ అవార్డుతో లారర్ ల్యాబ్స్ వారుఇప్పుడు ప్రజలకు మరియు మా వాటాదారులకు మరింత బాధ్యత వహిస్తాము అని లారస్ ల్యాబ్స్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు మరియు సిఇఒ డాక్టర్ సత్యనారాయణ చావా నర్సింహరావు చెప్పారు.డా.సత్యనారాయణ చావా ముంబైలో జరిగిన ఒక మెరుపు కార్యక్రమంలో భారత ప్రభుత్వంలోని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మరియు భారత ప్రభుత్వ రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ నుండి అవార్డును అందుకున్నారు.

# వర్తక సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం



యానాం (విజయభాను న్యూస్) : పుదుచ్చేరి రాష్ట్ర వర్తక సంఘం అధ్యక్షుడు ప్రస్తుత ఎమ్మెల్యే శివ శంకర్ ను యానం వర్తక సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సత్కారం నిర్వహించారు స్థానిక గాజుల వీధిలో గల గాజుల గార్డెన్ లో యానాం వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ఎం శివ శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్ని మట్లా డుతు రాష్ట్ర వ్యాప్తంగా వర్తకులు ఎదు ర్కొంటున్న సమస్యలపై ఆయన మాట్లా డారు ప్రభుత్వం నుండి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించే విధంగా చర్యలు చేపడతానని అన్నారు అనంతరం స్థానిక వర్తక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు ఈ కార్య క్రమంలో మాజేటి భాస్కర్ వెంకటేశ్వర్, నల్ల వెంకన్న,మల్లాడి సామేలు, గాజుల బ్రహ్మానందం (బాబి) గోపాలకృష్ణ , నల్ల రాము, వీరబాబు, కాపగంటి ఉమాశంకర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# "తైక్వాండో" సమ్మర్ కోచింగ్ క్యాంపును ప్రారంభించిన నగర మేయర్



విశాఖపట్నం/పద్మనాభం(విజయభాను న్యూస్) : ఆటలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె రెండువ జోన్, 11వ వార్డు పరిధిలోని ఆరిలోవ టి.ఐ.సి పాయింట్ వద్ద ఉన్న ఉషోదయ విద్యానికేతన్లో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ వారి ఆధ్వర్యంలో "తైక్వాండో" సమ్మర్ కోచింగ్ క్యాంప్ నకు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఆటలు మానసిక, శారీరకంగా ఎంతో ఉల్లాసాన్ని ఇస్తాయని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించే పోటీలు మే, 4వ తేదీన మొదలుకొని మే, 31వ తేదీ వరకు జరుగుతాయని, ఈ పోటీలలో 16 సంవత్సరాలు లోపు బాలబాలికలు పాల్గొంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి క్రీడలకు ఎంతో ప్రాముఖ్యతను ఇచ్చి యువతను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. మన విశాఖ నుండి ఎంతో మంది క్రీడాకారులు నేషనల్, ఇంటర్నేషనల్ స్థాయిలో ఆడినవారు ఉన్నారని, అందుకు ఇక్కడ వున్న క్రీడా కోచ్ ల ప్రోత్సాహం అభినందించదగినదని తెలిపారు.

తల్లిదండ్రులు పిల్లలకు విద్యార్థి దశ నుండే చదువుతోపాటు క్రీడలకు ప్రత్యేక సమయం కేటాయించి ప్రోత్సహించాలన్నారు. ప్రతి సంవత్సరం వై.ఎస్.ఆర్ కప్ పేరట నగరంలో వై. విజయసాయి రెడ్డి ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించి యువతను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం క్రీడలో నిర్వాహకులను, పోటీలలో పాల్గొంటున్న విద్యార్థులను మేయర్ అభినందించారు.

ఈ కార్యక్రమంలో 11వ వార్డు వై.ఎస్.సి.పి ఇంచార్జ్ గొలగాని శ్రీనివాసరావు, క్యాంప్ ఇంచార్జ్ షేక్ ఆలీ, జి. ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ఖరీఫ్ సాగుకు రైతులు సిద్ధం కావాలి

## - ఎంపీపీ బోకం సూర్యకుమారి



సబ్బవరం (విజయభాను న్యూస్) : రానున్న ఖరీఫ్ సాగు కు రైతులు సిద్ధం కావాలని స్థానిక ఎంపీపీ బోకం సూర్యకుమారి పిలుపునిచ్చారు. మండలంలోని గుల్లేపల్లి గ్రామ పంచాయతీ సచివాలయాన్ని ఆమె శనివారం సందర్శించి రైతు భరోసా కు ఎంపికయిన రైతుల జాబితాను ఆమె పరిశీలించారు. మండలంలో అర్హులైన రైతుల పేర్లు జాబితాలో లేకుంటే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు. అలాగే ఈ నెలలో విడుదల కానున్న 4వ విడత రైతు భరోసా డబ్బులు మండలంలోని 10,539మంది లబ్ధిదారుల ఖాతాల్లో జమ కానున్నదన్నారు. రైతులకు కావలసిన విత్త నాలు, వ్యవసాయ మందులు రైతుబరోసా కేంద్రాల్లో పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి పోతల సత్యనారాయణ, ఉప సర్పంచ్ గజ్జి దేముడు బాబు, బోకం సూర్యనారాయణ, కార్యదర్శి బ్రహ్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్షత్రియ వింగ్ ఆధ్వర్యంలో అల్లూరి వర్ధంతి వేడుకలు



విశాఖపట్నం/పద్మనాభం(విజయభాను న్యూస్) : వైజాగ్,గాజువాక,మరియు విజయనగరం క్షత్రియ యూత్ వింగ్ వారి ఆధ్వర్యంలో మన్యం వీరుడు, స్వతంత్ర పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు 98వ వర్ధంతి కార్యక్రమంలో బాగంగా అల్లూరి సీతారామరాజు జన్మస్థలం పద్మనాభం మండలం, పాండ్రంగి గ్రామంలో అల్లూరి సీతారామరాజు మరియు ఆయన తల్లి సూర్యనారాయణ అమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడినుంచి కార్స్ ర్యాలీతో వైజాగ్ సీతమ్మదార జంక్షన్ నందు అల్లూరి వారి విగ్రహం వరకు ర్యాలీ చేసుకుంటూ వచ్చి అక్కడ విగ్రహానికి నివాళులు అర్పించి అనంతరం క్షత్రియ పరిషత్ వద్దకు వచ్చి కేంద్ర మరియు రాష్ట్ర అధికార ప్రతినిధులు మరియు సమితి పెద్దల సమక్షంలో కార్యక్రమం జరుగుతుంది.

# గిరిజన మాలి, గౌడ తెగలను వెంటనే ప్రభుత్వ వెబ్ సైట్ లో పున్నరుద్దరించాలి

## మండల రెవేన్యూ అధికారికి వినతి పత్రం అందజేసిన టీడీపీ మండల నాయకులు



అల్లూరు జిల్లా.. పాడేరు. (విజయ భాను) ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గిరిజన ప్రాంతాల్లో జీవిస్తున్న మాలి,గౌడ తెగలను ప్రభుత్వ వెబ్ సైట్ నుండి తొలగించడానీ నిరసనగా తెలుగుదేశం పార్టీ మండల నాయకుల,కార్యకర్తల అధ్వర్యంలో పెద్ద ఎత్తున మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు అనంతరం మండల రెవెన్యూ అధికారికి వినతి పత్రం ఇచ్చిన అనంతరం తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరి పాంగి శాస్త్రీ బాబు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ఆదిమ నుండి జీవిస్తున్న గిరిజన మాలి,గౌడ తెగలను రాష్ట్ర వైసిపి ప్రభుత్వం ప్రభుత్వ వెబ్ సైట్ (సీరియల్ నెం.20) నుండి తొలగించడం చాలా దారుణమని దీన్ని వెంటనే పున్నరుద్దరణ్ణ చేయాలని ప్రభుత్వం చేసిన తప్పిదం వల్ల గిరిజన మాలిలు, గౌడ్లు పింఛను కి దరఖాస్తు చేయలేని దుస్తితిలో ఉన్నారని ఇది కేవలం గిరిజన మాలి గౌడ తెగలను రాష్ట్ర వైసిపి ప్రభుత్వం చిన్న చూపు చూడటమెనని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని లేదా కలెక్టర్ ఆఫీసు ముట్టడి తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు మండల అధ్యక్షుడు కిలో బలరాం మాట్లాడుతూ గిరిజనుల పట్ల ప్రభుత్వ తీరు ప్రజా వ్యతిరేకంగా ఉందని ఉద్యమం ద్వారా మాలిలు,గౌడ్ల సమస్యలు పరిష్కారించు కుంటమనీ ఈ విషయం పై మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ దృష్టికి తీసుకు వెళ్లామని చంద్రబాబు నాయుడు దృష్టికి కూడా తీసుకు వెళ్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పాంగి శాస్త్రి బాబు,మండల అధ్య క్షుడు కిలో బలరాం, వనభాసింగి సర్పంచ్ లక్ష్మణ్,ఉపాధ్యక్షుడు జగత్రాయ్, టీడిపి సీనియర్ నాయకులు అడికటియ తిరుపతి రావు, రఘుపతి, నీలకంఠ పాత్రో, చిరంజీవి, బాబుజి,టిఎన్ ఎస్ఎఫ్ మండల అధికార ప్రతినిధి మజ్జి చిన్నిబాబు, జోలపుట్ మాజీ సర్పంచ్ రామస్వామి, అర్జున్,తిరుపతి, ఈశ్వరరావు, రోతోన్,బొల్లు, ముకుందు, పడాల్,మదు, కామేశ్వరరావు, దాశరథి, క్షేత్రాపాలుడు, జగత్రాయ్,రాము, జెట్టు, దనుర్జయ్, మాలి,గౌడ తెగల నాయకులు, ప్రజలూ, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అల్లూరికి అల్లూరి విలేకర్లసంఘం ఘన నివాళి

## - జిల్లా ఆసుపత్రిలో పాలు, రొట్టె, పండ్లు పంపిణీ

## - సేవలో భాగంగా ఓ మహిళకు రెండు యూనిట్లు రక్తం పంపిణీ






అల్లూరి జిల్లా.(విజయభాను)పాడేరు..: తెల్ల దొరల గుండెల్లో దడ పుట్టించిన విప్లవ వీరుడు, తుపాకీ గుండుకు గుండెను చూపించిన మన్యం వీరుడుభారతావని గర్వించదగ్గ స్వాతంత్ర సమర యోధుడు అల్లూరి సీతారామ రాజు 98 వ వర్ధంతి సందర్భంగా అల్లూరి విలేకర్ల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు కోడా వెంకట సురేష్ కుమార్, కార్యదర్శి కొర్రా కృష్ణ రావు ఆధ్వర్యంలో సంఘ సభ్యులతో కలిసి నక్కల పుట్టులో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి ఆ అమర వీరుని కి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు (1897 జూలై 4 - 1924 మే 7) ఒక మహొజ్వల శక్తి. ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం.సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు అన్నారు.ఆయన పేరు వినగానే తెలుగు వాడికే కాదు ప్రతి భారతీయుడి రోమాలు నిక్కబొడుచుకుంటాయి. గర్వంతో కళ్ళు ఆకాశంవైపు చూస్తాయి. అంతటి ధీశాలిని కన్న ఈభరత భూమి గర్వపడుతోందన్నారు. ఎవరికైనా అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరం పడితే అల్లూరి విలేకర్ల సంక్షేమ సేవా సంఘానికి తెలియపరిచిన అట్లయితే అన్ని రకాల బ్లడ్ గ్రూప్ లు అందించగలమని అన్నారు. సేవా కార్యక్రమంలో భాగంగా అరకువెల్లి గ్రామానికి చెందిన ఎం. స్వాతి కి ఓ పాజిటివ్ బ్లడ్ గ్రూప్ 2యూనిట్లు ఇవ్వడం జారిందన్నారు. అనంతరం అల్లూరి జిల్లా (పాడేరు) జిల్లా ఆస్పత్రిలో 100 మంది రోగులకు పాలు,రొట్టె, పండ్లు డాక్టర్ నీరజ తో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వి. డేవిడ్ రాజు, బడిగంటి, శీనువాసరావు, వైస్ ప్రెసిడెంట్ కీల్లో నాగేశ్వరరావు,(ప్రేమ్ కుమార్) వైస్ సెక్రెటరీ, పోతురసా, వెంకట రాజ్, ట్రెజరార్,జనపరెడ్డి, శ్రీ హర్ష, లీగల్ అడ్వైజర్ నాడేలి రామకృష్ణ,ఎ పి టి ఆర్ ఎ అధ్యక్షుడు,కొంటా, దుర్గరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, విశ్వనాధం,రిపోర్టర్ వంతల కృష్ణారావు,తదితరులు పాల్గొన్నారు.

# వైవీ సుబ్బారెడ్డికి విశాఖ విమానాశ్రయంలో ఘనస్వాగతం





వైవీ సుబ్బారెడ్డికి విశాఖ విమానాశ్రయంలో ఘనస్వాగతం


విశాఖపట్నం (విజయభాను న్యూస్): విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి జిల్లాల ప్రాంతీయ సమన్వయకర్తగా బాధ్యతలు స్వీకరించి మొట్టమొదటిసారిగా విశాఖపట్నం వచ్చిన సందర్భంగా విశాఖ విమానాశ్రయంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ వై వి సుబ్బారెడ్డి కి ఘనంగా స్వాగతం పలికిన నగర ముఖ్య నాయకులు. తొలిసారిగా జిల్లాల ఇంచార్జి గా ప్రమాణ స్వీకారం చేసి విశాఖ విచ్చేసిన సందర్భంగా విశాఖ విమానాశ్రయంలో ఆయనకు ఘనస్వాగతం లభించింది .విజయవాడ నుండి విశాఖ విమానాశ్రయం చేరుకున్న ఆయనకు. గజమాలతో దుశ్శాలువతో సత్కరించి పలువురు . ఎమ్మెల్యేలు ఎంపీలు స్వాగతం పలికారు .

కార్యక్రమంలో భారీ పరిశ్రమలు ఐటీ పెట్టుబడులు మౌలిక వసతులు మరియు జౌళిశాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ , ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు , జిల్లా ఇన్ఛార్జి మంత్రి విడదల రజినీ, పార్లమెంటు సభ్యులు యం వి వి సత్యనారాయణ , భీశెట్టి సత్యవతి నగర మేయర్ హరి వెంకటకుమారి శాసనసభ్యులు నాగిరెడ్డి అదీప్ రాజ్ ,ఎంఎల్సీలు వంశీకృష్ణ శ్రీనివాస్ , వరుదు కల్యాణి వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు కె కె రాజు, సీతంరాజు సుధాకర్ , ఘట్టమనేని వెంకటేశ్వరరావుగా (జీవీ) కోలా గురువులు, చొక్కాకుల లక్ష్మి వెంకటరావు, విశాఖ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ , కట్టమూరి సతీష్ , నాయకులు దాడి వీరభద్ర రావు, దాడి రత్నాకర్ , దామా సుబ్బారావు, అనిల్ కుమార్ రాజు తదితరులు. ఆయనకు సత్కరించి అభినందించి స్వాగతం పలికారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో నేల డ్యాన్సులతో పులివేషాలతో ఆయనకు ఘనస్వాగతం పలికారు .

తదనంతరం విశాఖ విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గాన నగరములో పలు కార్యక్రమాలలో పాల్గొనుటకు బయల్దేరి వెళ్లారు .



విశాఖ విమానాశ్రయంలో వైకాపా రీజనల్ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి ని ఘనంగా సత్కరిస్తున్నారు నగర ప్రముఖులు



పోర్టు కళావాణి ఆడిటోరియంలో జరిగిన ఆత్మీయ సమావేశం కి హాజరై వై.వి.సుబ్బారెడ్డి కి మత తెలియజేస్తున్నా సబ్బవరం మండలం వైస్ ఎంపీపీ చొక్కాకుల గోవిందా.




విశాఖ పర్యటనలో భాగంగా సీతమ్మదార అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద స్వతంత్ర సమరయోధుడు,మన్యం వీరుడు అల్లూరి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న విశాఖ అనకాపల్లి అల్లూరి సీతారామరాజు జిల్లాల వైకాపా రీజనల్ కోఆర్డినేటర్, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, మంత్రి గుడివాడ అమర్నాథ్, నగర నాయకులు కేకే రాజు, చొక్కాకుల వెంకట్రావు, ముత్తంశెట్టి శ్రీనివాస్, మరియు స్థానిక కార్పొరేటర్లు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# వానప్రస్థంను సందర్శించిన మంత్రి



మురళీనగర్ (విజయభాను న్యూస్): స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషా శ్రీచరణ్ శనివారం విశాఖ పట్టాభిరామ గార్డెన్స్ లోని వానప్రస్థం వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. ఓల్డేజ్ హోంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులతో ముచ్చటించారు. పలువురికి వినికిడి యంత్రాలను పంపిణీ చేసారు. ఆశ్రమ నిర్వహణ తీరును పరిశీలించారు. ఓల్డేజ్ హోంను స్ఫూర్తిదాయకంగా నడుపుతున్నారని నిర్వాహకులు రొబ్బి శ్రీనివాస్ ను అభినందించారు.

# ఈ నెల 22న శ్రీమతి వైజాగ్ ఆడిషన్స్

## - ప్రచార పోస్టర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్, సినీనటుడు దీపక్ సరోజ్



విశాఖపట్నం( విజయభాను న్యూస్) : నగరంలో ఈ నెల 22న శ్రీమతి వైజాగ్ కాంటెస్ట్ కి సంబంధించిన ఆడిషన్స్ జరగనున్నాయి. ఈ మేరకు దొండపర్తిలో గల బెస్ట్ వెస్ట్రన్ హోటల్ లో శనివారం కార్యక్రమానికి సంబంధించిన ప్రచార పోస్టర్ ను ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, సినీనటుడు దీపక్ సరోజ్, వైకాపా మహిళా నాయకురాలు పేడాడ రమణి కుమారి ముఖ్య అతిధులుగా హాజరై ఆవిష్కరించారు. రేస్ ఎంటర్టైన్మెంట్స్, డ్రీమ్స్ ఎంటర్టైన్మెంట్స్ ఈవెంట్ మేనేజర్లు దాడి రవి కుమార్, అషరఫ్ ఖాన్

సంయుక్త ఆధ్వర్యంలో జరగనున్న ఈ కార్యక్రమానికి శ్రీ రాధా దామోదర్ స్టూడియోస్ అధినేత అడపాక ఫణీంద్ర కుమార్ మెయిన్ స్పాన్సర్ గా నిలిచారు. ఆయనతోపాటు బెస్ట్ వెస్ట్రన్ హోటల్ ఎండి శ్రీకాంత్, జెడి ఫ్యాషన్స్ టెక్నాలజీ ఎండి కట్టమూరి ప్రదీప్, ఐ రిష్ డెంటల్ కేర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్ పూర్ణిమ, హాలిడే వరల్డ్ ప్రతినిధి లక్ష్మి ప్రియ ప్రో సెలూన్ ఎండి సునీత, అజయ్ అగర్వాల్ తదితరులు సహకారం అందజేశారని నిర్వాహకులు వెల్లడించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో సీనియర్ పాత్రికేయులు ఎస్ఎస్ శివశంకర్, వైజాగ్ జర్నలిస్టు ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, విశాఖకు చెందిన ప్రముఖ మోడల్స్ బోండా సంధ్యారాణి, సౌజన్య, శిల్ప నాయక్, ముస్కాన్, చరిష్మా తదితరులు పాల్గొన్నారు. ఈ ఈ కాంటెస్ట్ లో ఆసక్తిగల మహిళలు పాల్గొనేందుకు ఈ నెంబర్లను 9393936465, 9948911427 సంప్రదించగలరని కోరారు.



# అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళులు అర్పించిన కేంద్ర మరియు రాష్ట్ర మంత్రులు



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా, బీచ్ రోడ్డులోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి, మరియు రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక, టూరిజం మరియు యువజన సర్వీసులు శాఖ మంత్రి ఆర్.కె.రోజా, నగర్ మేయర్, గొలగాని వెంకట హరి కుమారి, పార్లమెంటు సభ్యులు ఎం .వి.వి.సత్యన్నారాయణ, ఎం .ఎల్ .సి.లు వరుదు కళ్యాణి, పి.వి.ఎన్. మాధవ్, జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, జి.వి.ఎం.సి కమిషనర్ లక్ష్మిషా, నెట్ క్యాప్ ఛైర్ పర్సన్ కె.కె.రాజు, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ జూలై 4 నుండి వచ్చే సంవత్సరం జూలై 4 వరకు సంవత్సరం పాటు రాష్ట్రప్రభుత్వం, సామాజిక, రాజకీయ సంస్థలతో కలిసి సంక్షేమ పథకాలు అమలుకు కార్యాచరణ అమలు చేస్తామన్నారు.

రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ఆర్.కె.రోజా మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజుల 27 సంవత్సరాలు జీవించారని, కాని 27 తరాలకు గుర్తుండేలా స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. రాష్ట్రంలో ఒక జిల్లాకు అల్లూరి సీతారామరాజు జిల్లాగా నామకరణం చేయడం ఆయనకు మనమిచ్చే గౌరవమన్నారు. అల్లూరి కోరుకున్న విధంగా మన్యం ప్రజలకు అనేక అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. 22 ఎకరాలలో అల్లూరి సీతారామరాజు మ్యూజియం అభివృద్ధికి కేంద్రప్రభుత్వం ఆమోదించడం జరిగిందన్నారు. అల్లూరి సీతారామరాజు తిరిగిన ప్రాంతాలను టూరిజం ప్రాంతాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.



## పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వడం కోసమే ఇంగ్లీష్ మీడియం



విజయవాడ(విజయభాను న్యూస్) : ఇంగ్లీష్ మీడియంపై చంద్రబాబు వ్యాఖ్యలకు రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత కౌంటర్ ఇచ్చారు. పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వడం కోసమే ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టామని ఆమె అన్నారు. "వాళ్ల పిల్లలను విదేశాల్లో ఇంగ్లీష్ మీడియం చదివించుకోవచ్చు.. పేదలు ఇంగ్లీష్ చదువులు చదవకూడదన్నదే చంద్రబాబు రూల్" అంటూ మంత్రి మండిపడ్డారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి మాట్లాడే మాటలు ఇవ్వేనా.ఇంగ్లీష్ మీడియం చదువుకుంటే మొద్దబ్బాయిల్లా మారతారని తమకు ఇప్పటివరకూ తెలియదు. అలా కూడా ఆలోచించవచ్చా అని ప్రతిపక్షనేత చెప్పే వరకూ తెలియదంటూ మంత్రి ఎద్దేవా చేశారు. "ఈ మూడేళ్ల రాష్ట్రంలో జగన్ పాలనపై ప్రజలు సంతోషంగా ఉన్నారు. గత ప్రభుత్వాల కంటే సంతోషంగా ఉన్నామని ధైర్యంగా చెబుతున్నారు. కరోనా సమయంలో టీడీపీ నేతలు ఎక్కడున్నారో వారికే తెలియదు.

ఇప్పుడేమో జనాన్ని ఉద్ధరించేస్తామని తయారయ్యారు. సీఎం జగన్‌ను పిల్లలందరూ మేనమామగా భావిస్తున్నారు. పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వడం కోసమే ఇంగ్లీష్ మీడియం" అని మంత్రి తానేటి వనిత అన్నారు.

# జాతీయ వృద్ధుల హెల్ప్‌లైన్ 14567 ప్రారంభం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : సీనియర్ సిటిజన్‌ల కోసం జాతీయ వృద్ధుల హెల్ప్‌లైన్ టోల్-ఫ్రీ నంబర్ 14567 ను స్త్రీ శిశు సంక్షేమ, విభిన్నప్రతిభావంతులు, ట్రాన్స్ జెండర్, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి కె.వి. ఉషశ్రీ చరణ్ ప్రారంభించారు. సీతమ్మధార కే ఆర్ ఎం కాలనీ ముంజేటి పార్క్ లో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి మాట్లాడారు. భారతదేశంలోని సీనియర్ సిటిజన్‌ల సమస్యలు పరిష్కరించేందుకు ఒక వేదికగా ఈ హెల్ప్ లైన్ పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ ఏజెన్సీలు, లాభాపేక్ష లేని సంస్థలు, స్వచ్ఛంద సేవకులతో సహా అత్యంత నిబద్ధత కలిగిన భాగస్వాముల సమిష్టి ద్వారా అవసరమైన సమాచారం, న్యాయ సలహాలు, సూచనలు అందించడం హెల్ప్ లైన్ 14567 ముఖ్య ఉద్దేశమన్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వాలు, లాభాపేక్షలేని సంస్థల సహకారంతో సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వ కార్యక్రమంగా చెప్పారు. ఈ హెల్ప్‌లైన్ ప్రధాన ఉద్దేశ్యం "భారతదేశంలోని సీనియర్ సిటిజన్‌లకు సేవ చేయడం , సంతోషకరమైన, ఆరోగ్యకరమైన వృద్ధాప్యాన్ని అందించడమేనని చెప్పారు. జాతీయ స్థాయిలో సీనియర్ సిటిజన్ల కోసం నేషనల్ హెల్ప్‌లైన్ ను గత ఏడాది అక్టోబర్ ఒకటిన అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రారంభించారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఎల్డర్ లైన్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ డిఫెన్స్ , డిపార్ట్‌మెంట్ ఫర్ ది డిఫరెంట్లీ ఎబిల్డ్, సీనియర్ సిటిజన్స్ కింద స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థ ల మధ్య భాగస్వామ్యంగా ఏర్పాటు చేయబడిందని తెలియజేశారు. ఇది ఆంధ్ర ప్రదేశ్ లో హెల్ప్ ఏజ్ ఇండియా స్వచ్ఛందసంస్థ ద్వారా కొనసాగించబడుతుందన్నారు. హెల్ప్‌ఏజ్ ఇండియా వృద్ధుల జీవిత నాణ్యతను మెరుగుపరచడానికి వారి సంరక్షణ కోసం గత 44 సంవత్సరాలుగా పనిచేస్తుందన్నారు. హెల్ప్‌ఏజ్ ఇండియా వృద్ధులకు చురుకైన, ఆరోగ్యకరమైన, గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేందుకు హక్కును కలిగి ఉన్న సమాజం కోసం కృషిచేస్తుందని పేర్కొన్నారు. ఎల్డర్‌లైన్ ఆంధ్ర ప్రదేశ్ లోగల 26 జిల్లాలను కవర్ చేస్తోందని చెప్పారు.విశాఖపట్నం కనెక్ట్ సెంటర్‌లో 10 మంది కాల్ ఆఫీసర్లు, 26 జిల్లాలకు 7గురు ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్స్ , ప్రోగ్రామ్ మేనేజర్ నేతృత్వంలోని నలుగురు టీమ్ లీడర్‌లతో పనిచేస్తోందన్నారు. ఈ ఎల్డర్‌లైన్ 14567 ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, ఈ అవకాశాన్ని వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెల్ప్ ఏజ్ ఇండియా ప్రాజెక్ట్ మేనేజర్, మృణాల్ శ్రీకాంత్ లంకపల్లి ,టీమ్ లీడర్స్, కాల్ ఆఫీసర్స్ శంకర్ నారాయణ, సతీష్ సాజిదా, శిరీష ,వికలాంగులు ట్రాన్స్ జెండర్స్ మరియు సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జగదీష్ , విశాఖ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ప్రతినిధులు మంగపతిరావు, హేతు పాల్గొన్నారు.





# స్వరూపానందేంద్రను కలిసిన టీటీడీ ఛైర్మన్



పెందుర్తి (విజయభాను న్యూస్): తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి శనివారం రాత్రి విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శించారు. పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములను కలిసి ఆశీస్సులు అందుకున్నారు. రాజశ్యామల అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం నూతనంగా చేపట్టదలచిన కార్యక్రమాలను స్వాములకు వివరించారు. కోవిడ్ ప్రభావం పూర్తిగా తగ్గి భక్తుల రద్దీ పెరిగిన దృష్ట్యా టీటీడీ తీసుకోవాల్సిన చర్యలపై స్వరూపానందేంద్ర స్వామి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి పలు సూచనలు చేశారు.





తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి అద్యక్షులు మరియు విశాఖపట్నం , అనకాపల్లి మరియు అల్లూరి సీతారామరాజు జిల్లాల ప్రాంతీయ అద్యక్షులు గా నియమితులైన తదుపరి మొదటిసారిగా విశాఖపట్నం విచ్చేసిన వై వి సుబ్బారెడ్డి కి అక్కయ్యపాలెం పోర్టు కళావాణి లో జరిగిన వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయసమావేశంలో మర్యాదపూర్వకంగా కలిసిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న వీకే పీసీపీఐఆర్ యు డి ఏ ఛైర్మన్ చొక్కాకుల లక్ష్మి వెంకటరావు మరియు సబ్బవరం మండలం వైస్ ఎంపీపీ చొక్కాకుల గోవింద.



విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ మరియు తి.తి.దే ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డికి విశాఖ విమానాశ్రయంలో స్వాగతం పలికిన వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com